

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 8 మార్చి 2025 5 పేజీలు




# మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు పరచడం జరుగుతు న్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మార్చి 8 అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొట్టమొదట మార్చి 8, 1977 స అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని జరుపుకోవడం జరిగిందని తెలిపారు. మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖలోని మహిళా సాధికారత కేంద్రం బేటి బచావో బేటి పడావో 10 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంతర్జా తీయ మహిళా దినోత్సవం వేడుకలు కలెక్టరేట్ ఐడిఓసి హాల్లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరు కావడం జరిగింది ఈ మహిళా దినోత్సవ థీమ్ స్త్రీ యొక్క పురోగతి గురించి, మహిళలు ఇంట్లో, బయట కూడా అన్ని రంగాల్లో ముందున్నారని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ (మిగతా 2లో)




### మహిళలు అన్ని రంగాల్లో

# ముందుకు ప్రయాణించాలి

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత

**సూర్య ఇందూర్**

మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ముందుకు రావాలని ప్రతిభను కనబడుచాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా మహిళలు ఉన్నత చదువులు చదువుకొని శక్తివంతులై అన్ని రంగాల్లో ముందుకు రావాలని అన్నారు. మహిళల ఆత్మ రక్షణ కోసం కరాటే లాంటి శిక్షణ తీసుకోవాలని జ్ఞానాన్ని పొందాలని సమాజంలో మహిళలపై జరుగుతున్నటువంటి దాడులు, అత్యాచారాలు నివారణకై చట్టాల మీద అవగాహన పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి (మిగతా 2లో)



# నూతన కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నూతనంగా ఎస్పీ రాజేష్ చంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ జారీ చేశారు. 2015 బ్యాచ్ కి చెందిన రాజేష్ చంద్ర కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి డిసిపిగా పదవి బాధ్యతలు నిర్వహించారు .తాజాగా ఆయన కామారెడ్డి జిల్లా కేంద్రానికి బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న సింధు శర్మను ఇంటలిజెంట్ ఎస్పీగా బదిలీ అయ్యారు.

# విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత సాధించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

శుక్రవారం జిల్లా కలెక్టర్ బిబిపేట్ నందు జడ్పిహెచ్ఎస్ తిమ్మయ్య నారాయణరెడ్డి సుశీల స్కూల్ విజిట్ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి అశోక్ మండల విద్యాశాఖ అధికారికలెక్టర్ స్వాగతం పలికారు. స్కూల్ వాతావరణము స్కూల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు కంప్యూటర్ ల్యాబ్ సైన్స్ ల్యాబ్ టెన్త్ క్లాస్ విద్యార్థి విద్యార్థులతోని కలెక్టర్ అవగాహన కల్పించడం జరిగింది. జరగబోయే టెన్త్ క్లాస్ రిజల్ట్‌లో 100% రిజల్ట్ రావాలని ఆదేశాలు ఇవ్వడం అయినది. ప్రభుత్వ స్కూల్ అయినప్పటికీ అన్ని సౌకర్యాలు కల్పించిన ందుకు మిడ్ డే మీల్స్ ఫెసిలిటీస్ విద్యార్థి విద్యార్థులు అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే వారిని పరిశీలించడం జరిగింది. కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం పరిచారు, దాని తర్వాత బిబిపేట్ గ్రామపంచాయతీ సంబంధించిన ఓపెన్ వెల్ పరిశీలించడం జరిగింది. రాబోయే సమ్మర్లో ఏ గ్రామానికి గాని నీటి ఎద్దడి కాకుండా చూసుకోవాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడం జరిగింది. ఓపెన్ వెల్‌కు జాలిమూత ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీలో నిధులు లేవని తెలుపగా కలెక్టర్ నిధులను ఇస్తారని చెప్పడం జరిగింది. సంబంధిత EE ఎస్టిమేట్ వేసి సమర్పించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. దాని తర్వాత మండల పరిషత్ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్‌హౌస్ పరిశీలించడం జరిగింది. మోడల్ ఇంటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడమైనది. బిల్డింగ్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్ స్లాబ్ (మిగతా 2లో)



# నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ గా పోతరాజ్ సాయి చైతన్య నియమితులయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 2016 బ్యాచుకు చెందిన అయన యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పని చేస్తున్నారు. తాజాగా ఆయనను నిజామాబాద్ బదిలీ చేశారు. గతంలో ఇక్కడ పని చేసిన సీపీ కల్మేశ్వర్ సుమారు ఐదు నెలల క్రితం హైదరాబాద్‌లో ట్రైనింగ్ సెంటర్ కు బదిలీ అయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కామారెడ్డి ఎస్పీ సింధుశర్మ ఇంచార్జ్ సీపీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

## - ఏఐకెపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి కిషన్ డిమాండ్

సూర్య మోర్తాడ్



గ్రామాల్లో చెత్త, చెదారం, మురికి కాలువలను శుభ్రం చేస్తూ, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా నిరంతరం పనిచేస్తున్న గ్రామపంచాయతీ పారిశు ద్ధ్య కార్మికుల నెలసరి వేతనాలు చెల్లించకుండా పనిచేయించుకోవడం సిగ్గుచేటని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కిషన్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమైన నిత్యం కష్టపడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు గత 4 నెలల నుండి జీతభత్యాలు చెల్లించక పోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లింపులో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని 2016 సంవత్సరంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. పంచాయతీ కార్మికుల శ్రమ దోపిడీ చేస్తూ సరైన సమయంలో జీతాలు చెల్లించకుండా వారి కుటుంబాలపై ప్రభావం చూపే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. కాగా మున్సిపాలిటీ పరిధిలో, గ్రామపంచాయతీ పరిధిలో చేసేది ఒకే విధమైన పని అయినప్పటికీ వేతనాలు చెల్లించడంలో వ్యత్యాసం ఉందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం 16 వేల 5 వందలు రూపాయలు చెల్లిస్తుంటే, గ్రామపంచాయతీ కార్మికులకు కేవలం 9 వేల 5 వందలు రూపాయలు చెల్లిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా అట్టి వేతనాలు ప్రతినెల చెల్లిం చకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు దుర్భ మైన పరిస్థితుల్లోకి నెట్టబడుతున్నాయన్నా రు. నెలల తరబడి జీతాలు చెల్లించకుంటే వారికి కుటుంబ పోషణ భారమై మానసికంగా కృంగి పోతున్నారని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇటు పని భారంతో అనారోగ్య పాలు అవుతూ కాలం వెళ్లదీస్తున్న పరిస్థితులు ఉన్నా యన్నారు. వీరికి చట్టపరమైన హక్కులు, సౌక ర్యాలు కల్పించడం లేదన్నారు. గ్రామపం చాయ తీ కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు సక్రమంగా ప్రతినెల చెల్లించా లని డిమాండ్ చేశారు. పంచా యితీ కార్మికులకు జీతాలు చెల్లించడం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయి ంచాలని కోరారు. అంతేగాకుండా మల్టిపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, పి ఎఫ్, ఈ ఎస్ ఐ, ఇన్సూరె న్స్ సౌకర్యం కల్పించా లన్నారు. కార్మికులకు ఉద్యోగ విరమణ బెనిఫిట్ క్రింద 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఉద్యోగ విరమణ పొందిన మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న జీతభత్యాలు వెంటనే కార్మికులకు చెల్లించాలని, లేనియెడల ఏఐకెపిఎస్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకురాలు సత్యక్క, గజానంద్, దశరథ్, దయాల్ సింగ్, మజీద్, రాజేశ్వర్, దుర్గయ్య, నరసయ్య, సువర్ణ, జమున, గంగాధర్, చిన్న సాయన్న, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## - కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి




ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్య ంలో శుక్రవారం రోజున ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ సూపరి ంటెండెంట్ ఆఫ్ పోలీస్ చైతన్య రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ మనిషి జీవితంలో మహిళ పాత్ర వెలకట్టలేనిదని, తల్లి పాత్రను



తమ జీవితానికి అన్వయించుకుని సంక్షిప్తంగా తెలియజేశారు. చైతన్య రెడ్డి మాట్లాడుతూ తన అభివృద్ధికి తన అమ్మమ్మ మరియు అమ్మ స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలియజేశారు. విమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ శ్రీవల్లి మాట్లాడుతూ జీవితంలో వచ్చే సమస్యలను భూతద్దంలో చూడకుండా చిన్నచిన్న భాగాలుగా విడగొట్టి సమస్యను అధిగమించి విజయాన్ని సాధించాలని సూచించారు. ఉపన్యాస మరియు పోస్టర్ మేకింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వప్రసాద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ. జయప్రకాష్, ఎన్సిసి కోఆర్డినేటర్ సుధాకర్ మహిళా అధ్యాపకులు జి. మానస,బి.శారద, రాజశ్రీ,బి.శ్రీలత, ఫర్వీన్ ఫాతిమా, ఆఫ్రిన్ ఫాతిమా, ఉమారాణి, శ్రీలత, యు.స్వాతి, ఎస్.కవిత బి.శ్రీలత, ఏ.శ్రీలత,తబస్సుమ్, పి. మీరాబాయి, వెన్నెల, గౌతమి రమణ,సత్య శ్రీ,, భాగ్యలక్ష్మి, లత, వసంత, అధ్యాపకులు ఎన్. రాములు,హిందీ ఆచార్యులు, డాక్టర్ జి. శ్రీనివా సరావు, డాక్టర్ రాజ్ గంభీర్,కె.శ్రీనివాస్, మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### స్త్రీనిధిలో రాజంపేట మండల సమాఖ్యకు జిల్లా స్థాయి అవార్డు

సూర్య రాజంపేట



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన జిల్లా స్థాయి కార్యక్రమంలో, రాజంపేట మండల సమాఖ్య 2024-25 ఆర్థిక సంవత్సరానికి ద్వితీయ అవార్డును అందుకుంది. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా, మండల సమాఖ్య ఆర్. సాయిలు (ఏపీఎం ), అధ్యక్షురాలు సుతారి లక్ష్మి, కార్యదర్శి సిహెచ్. లత, అసిస్టెంట్ మేనేజర్ సౌజన్య ఈ అవార్డును స్వీకరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్త్రీనిధి ద్వారా 100% రుణాలు అందజేయడం, రికవరీ సక్రమంగా నిర్వహించడం, పాడి గేదలు, పెరటి కోళ్లు, మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం వంటి సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ

సూర్య బీర్కూర్



బీర్కూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల పోటీలతో పాటు వివిధ రంగాలలో రాణిస్తునటువంటి ఉత్తమ మహిళలకు సన్మానం చేశారు. మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు రఘు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, చదువుతోపాటు రాజకీయంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాను ప్రకాష్, ఏఎంసి వైస్ చైర్మన్ యామారాములు, రెడ్ క్రాస్ జిల్లా ప్రతినిధి విఠల్, ఏపియం గంగాధర్ యాదవ్, మహేందర్, నాగలక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### మీనాక్షి నటరాజన్ ను కలసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

సూర్య- బిక్కనూర్



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి- శ్యామల దంపతులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించేందుకు అన్ని పార్టీలు ఏకమయ్యాయని, అలాగే 28 వేల చెల్లని ఓట్లలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చినట్లు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోసం పనిచేసిన పార్టీ కార్యకర్తలకు తగిన గౌరవం ఇవ్వాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెల్పొందేలా ఇప్పటినుండే పార్టీ చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులను జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి వివరించారు

### స్త్రీనిధిలో మండల సమాఖ్యకి ప్రథమ అవార్డ్

సూర్య- బిక్కనూర్



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో బిక్క నూర్ మండల సమాఖ్య కి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాస్థాయి ప్రథమ అవార్డు సొంతం చేస్తుందని ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ చెప్పారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి, కార్యదర్శి విజయ స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ పద్మలకు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఏపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్త్రీనిధి ద్వారా 100% రుణాలు అందజేయడం, రికవరి సక్రమంగా చెల్లించడం మరియు పాడి గేదలు, పెరటి కోళ్లు, మైక్రో ఎంటర్ ప్రైజెస్ ల ద్వారా రుణాలు అందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నందుకు మహిళా సమైక్యకు జిల్లాలోనే మొదటి స్థానం లభించి ందని, ఈ సందర్భంగా మహిళా సమైక్య సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

### బాధిత కుటుంబానికి ఎక్స్గ్రేషియా చెక్కు అందజేత

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన గజ్జల లింగం గతంలో పొలం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షా %న్గ%క్ తో మరణించగా, విద్యుత్ శాఖ ఎక్స్గ్రేషియా క్రింద రు 5 లక్షల రూపాయల విలువ గల చెక్కును శుక్రవారం విద్యుత్ అధికారులతో కలిసి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని మోహన్ రెడ్డికి గతంలో తెలియచేయగా, వరంగల్ వెళ్లి విద్యుత్ అధికారులతో మాట్లాడి చెక్కు రావడానికి కృషి చేశారని, వారికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్లూరి రగోతం రెడ్డి, రెడ్డి నాయక్, బంటి ప్రవీణ్, దుంపల బాలరాజు, పెండ్యాల నర్సారెడ్డి, గజ్జల చిన్న రాజు, తోట లింగం, గజ్జల రాజు, తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక ట్రాక్టర్ సీజ్, వ్యక్తుల బైండోవర్

-బెల్ట్ షాప్ సీజ్ -ఎస్ఐ స్రవంతి

సూర్య కామారెడ్డి / దోమకొండ



కామారెడ్డి మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన ముట్టి నవీన్ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసిన డ్రైవర్ ను తహశీల్దార్ ముందు గురువారము బైండోవర్ చేసినట్లు ఎస్సై స్రవంతి తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా ఎవరు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం అంబరిపేట గ్రామములో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ప్రభాకర్ గౌడ్ షాప్ లో 131 లీటర్ల మద్యమును పట్టి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై స్రవంతి తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ఆమె తెలిపారు.

# ఇంటర్ పరీక్షలు ...652 గైర్హాజరు....

## - ఇంటర్ బోర్డు స్క్వాడ్ బృందాల తనిఖీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. 652 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. జిల్లాలో మొత్తం 18,649 మంది విద్యార్థులకు గాను17,997 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలియజేశారు. మొత్తం 96.5 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు. ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం డిప్యూటీ సెక్రటరీ లు యదగిరి, ఖాదర్ షరీఫ్ లు ధర్పల్లి లో రెండు పరీక్ష కేంద్రాలు, భీంగల్ లోని రెండు పరీక్ష కేంద్రాలు, మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి సమీక్షించారు. నిజామాబాద్ పట్టణంలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్ లో ప్రశ్న పత్రాల నిక్షిప్తం చేసిన విధానం పరిశీలించి కస్టోడియన్



ప్రశ్న పత్రాల పంపిణీ ని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రవికుమార్ పరిశీలించారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 49 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు.. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు తాను ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లు, హై పవర్ కమిటీ, బల్క్ అధికారి, కస్టోడియన్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షణ చేసారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలపూడి రవికుమార్ నిజామాబాద్ పట్టణంలోని కంటేశ్వర్ ఎస్సార్ జూనియర్ కళాశాలలు ఏ, బి కేంద్రాలను, దాస్ నగర్ లోని మహాత్మా జ్యోతిబపూలే జూనియర్ కళాశాల, మక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందిపేట్ లోని మోడల్ జూనియర్ కళాశాల, ఐలాపూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లను తనిఖీ చేసి సమీక్షించారు. హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల, సిఎస్ఐ జూనియర్ కళాశాల, నిర్మల హృదయ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లను తనిఖీ చేసి సమీక్షించారు. పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ చిన్నయ్య, రజీయుదిన్ అస్లాం, కనకమహాలక్ష్మి 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 5 పరీక్ష కేంద్రాలను, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నర్సయ్య, బాలాజీ, యమున బృందం 21 పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్కాడ్ బృందాలు ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బల్క్ అధికారి బుద్ధిరాజ్ మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు.

## డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

**- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ చైతన్య రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ మనిషి జీవితంలో మహిళ పాత్ర వెలకట్టలేనిదని, తల్లి పాత్రను తమ జీవితానికి అన్వయి ంచుకుని సంక్షిప్తంగా తెలియజేశారు. చైతన్య రెడ్డి మాట్లాడుతూ తన అభివృద్ధికి తన అమ్మమ్మ మరియు అమ్మ స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలియజేశారు. విమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ శ్రీవల్లి మాట్లాడుతూ జీవితంలో వచ్చే సమస్యలను భూతద్దంలో చూడకుండా చిన్నచిన్న భాగాలుగా విడగొట్టి సమస్యను అధిగమించి విజయాన్ని సాధించాలని సూచించారు. ఉపన్యాస మరియు పోస్టర్ మేకింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వప్రసాద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ. జయప్రకాష్, ఎన్సిసి కోఆర్డినేటర్ సుధాకర్ మహిళా అధ్యాపకులు జి. మానస,బి.శారద, రాజశ్రీ,బి.శ్రీలత, ఫర్వీన్ ఫాతిమా, ఆఫ్రిన్ ఫాతిమా, ఉమారాణి, శ్రీలత,యు.స్వాతి,ఎస్.కవిత బి.శ్రీలత, ఏ.శ్రీలత,తబస్సుమ్, పి. మీరాబాయి, వెన్నెల, గౌతమి రమణ,సత్య శ్రీ,, భాగ్యలక్ష్మి, లత, వసంత, అధ్యాపకులు ఎన్. రాములు,హిందీ ఆచార్యులు, డాక్టర్ జి. శ్రీనివాసరావు,డాక్టర్ రాజ్ గంబీర్,కె.శ్రీనివాస్, మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు చేపట్టిన 30 సంవత్సరాల పైబడిన వారికి మధుమేహం, రక్త పోటు, క్యాన్సర్ ఇతర వ్యాధుల నిర్ధారణ వైద్య పరీక్షాలను కచ్చితంగా చేయించుకోవాలని, ఎలాంటి అధైర్య పడకుండా ఆరోగ్య సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మండల వైద్యురాలు దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ సూచించారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో కొనసాగుతున్న ఎన్సీడీ కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లు అంకిత, ప్రశాంత్, ఏఎన్ఎంలు హేమలత, యశోద, రేణుక, మంజుల, శ్యామల, ఆశా కార్యకర్తలు సంతోషి, సుకన్య తదితరులు ఉన్నారు.

## పల్లె దవాఖాన తనిఖీ.

**- పల్లెల్లో రోగులకు సరైన సేవలు అందించాలి. - రాష్ట్ర క్వాలిటీ ప్రోగ్రాం అధికారిని రాధిక**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



గ్రామాలు పల్లెల్లో ఏర్పాటు చేసిన పల్లె దవఖానాల ద్వారా గ్రామీణ ప్రాంత రోగులకు సరైన సేవలు అందించాలని రాష్ట్ర క్వాలిటీ ప్రోగ్రాం అధికారిని రాధిక అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆత్మకూరు పల్లె దవాఖానా ను జాతీయ క్వాలిటీ టీమ్ సభ్యులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ టీం అధికారి అయిన రాష్ట్ర క్వాలిటి ప్రోగ్రాం అధికారిని రాధిక మాట్లాడుతూ.. పల్లె దవాఖానా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పల్లె దవఖానాలో రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, దవఖానకు వచ్చే రోగుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ పద్మజ, క్వాలిటీ మేనేజర్ జహీర, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ సృజన్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు, మేల్ వర్కర్ మురళి, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## స్త్రీనిధిలో మండల సమాఖ్యకి ప్రథమ అవార్డ్

**సూర్య- బిక్కనూర్**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో బిక్క నూర్ మండల సమాఖ్య కి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాస్థాయి ప్రథమ అవార్డు సొంతం చేస్తుందని ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ చెప్పారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి, కార్యదర్శి విజయ స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ పద్మలకు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఏపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్త్రీనిధి ద్వారా 100% రుణాలు అందజేయడం, రికవరి సక్రమంగా చెల్లించడం మరియు పాడి గేదలు, పెరటి కోళ్లు, మైక్రో ఎంటర్ ప్రైజెస్ ల ద్వారా రుణాలు అందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నందుకు మహిళా సమైక్యకు జిల్లాలోనే మొదటి స్థానం లభించి ందని, ఈ సందర్భంగా మహిళా సమైక్య సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

## డీసీఎం వ్యాన్ ఢీకొని ఒకరికి గాయాలు

**సూర్య రెంజల్**

డీసీఎం వ్యాను ఢీకొని ఒకరికి గాయాలైనట్లు రెంజల్ ఎస్సై సాయన్న తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే రెంజల్ మండల కేంద్రానికి చెందిన నర్త సత్యనారాయణ అనే వ్యక్తి ద్విచక్ర వాహనానికి, డిసిఎం వ్యాన్ కళ్యాపూర్ చౌరస్తాలో ఉదయం 10:30 గంటల సమయంలో ఢీ కొట్టడంతో కుడికాలు, చేతులకు గాయాలు అయినట్లు, ద్విచక్ర వాహనం కూడా ధ్వంసం అయినట్లు ఎస్సై తెలిపారు. డీసీఎం వ్యాన్ డ్రైవర్ షేక్ వసీం ఖురేషి అజాగ్రత్త తో డీసీఎం ను నడపడంతోనే ద్విచక్ర వాహనదారుడికి గాయాలైనట్లు ఎస్సై తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సకాలంలో ఆస్తి పన్ను చెల్లించాలి - మున్సిపల్ కమిషనర్.

**సూర్య - మోపాల్**



రైస్ మిల్లుల యజమానులు సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించాలని కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ సూచించారు. శుక్రవారం ఖానాపూర్ పరిధి లోని పలు రైస్ మిల్లులను తనిఖీ చేశారు. ఆస్తి పన్ను బకాయిలు ఉన్న యాజమాన్యలకు మూడు రోజుల సమయాన్ని ఇచ్చారు. అలాగే రైస్ మిల్లులు ఎన్ని గజాలు ఉన్నాయో కొలిచి వాటికీ అనుగుణంగా ఆస్తి పన్ను వేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, జోనల్, నోడల్, అధికారులు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## పాఠశాలలోకుర్చీలు వితరణ చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని మత్త మాల గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్ర వారం,తనవంతు బాధ్యతగా కుర్చీలను కాంగ్రెస్ నాయకులు ఆశ మోళ్ల సాయిబాబా చేతుల మీదుగా పాఠశాలలో ఉన్న విద్యార్థులకు వితరణ చేశారు అనంతరం ఆయన మాట్లాడారు పిల్లలకు మంచి చదువులు అందించి వారి ఉన్నత జీవితాన్కి తోడ్పడాలని వారిని మంచి స్థాయిలో ఉండేవిధంగా చూడాలని కోరారు తాను చిన్నప్పుడు పాఠశాల లో చదువు కున్నానని అప్పట్లో విద్యార్థులకు ఇన్ని చికర్యలు లేవని అన్నారు ఇప్పుడు ప్రభుత్వం ప్రతి పాఠశాలకు అనేక సౌకర్యాలు అందిస్తుందని అన్నారు ఈ కార్య క్రమం లో ఉపాధ్యాయిని లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**- బోధన్ ఎసిపి**

**సూర్య రెంజల్**




రంజాన్ పండుగను ప్రశాంత ంగా జరుపుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం రెంజల్ మండలం లోని సాటపూర్ రైతు వేదికలో శాంతి కమిటీ సమావేశాన్ని ఎస్సై సాయన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రంజాన్ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. మైనార్టీలు-హిందువులు అందరూ కలిసి పండుగలను ప్రశాంతంగా జరుపుకున్నప్పుడే, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మి ఘర్షణలకు పాల్పడకుండా, సైబర్ నేరగాళ్ల మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## మోతేలో విద్యుత్ అధికారులు పొలంబాట

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో విద్యుత్ అధికారులు రైతులకు విద్యుత్ వాడకంపై అవగాహన కల్పించారు. శుక్రవారం లింగంపేట ఏఈ సాయినాథ ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ అధికారులకు తెలుపకుండా ఎలాంటి మరమ్మతులు చేయవద్దన్నారు. మోటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. ట్రాన్స్ఫర్ ల వద్ద ఫీజులు పోయిన మైనర్ మరమ్మతులు ఉన్న నేరుగా రైతులు చేయవద్దన్నారు. స్థానిక లైన్మెన్ లకు సమాచార ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ లక్ష్మీనారాయణ, మోతిలాల్, అనిల్, ప్రసాద్,వహీద్,రైతులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్, వ్యక్తుల బైండోవర్

**-బెల్ట్ షాప్ సీజ్ -ఎస్ఐ స్రవంతి**

**సూర్య కామారెడ్డి / దోమకొండ**

కామారెడ్డి మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన ముట్టి నవీన్ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసిన డ్రైవర్ ను తహశీల్దార్ ముందు గురువారము బైండోవర్ చేసినట్లు ఎస్సై స్రవంతి తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా ఎవరు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం అంబరిపేట గ్రామములో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ప్రభాకర్ గౌడ్ షాప్ లో 131 లీటర్ల మద్యమును పట్టి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై స్రవంతి తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ఆమె తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

## - ఏఐపికేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి కిషన్ డిమాండ్



**సూర్య మోర్తాడ్**

గ్రామాల్లో చెత్త, చెదారం, మురికి కాలువలను శుభ్రం చేస్తూ, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా నిరంతరం పనిచేస్తున్న గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల నెలసరి వేతనాలు చెల్లించకుండా పనిచేయించుకోవడం సిగ్గుచేటని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కిషన్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమైన నిత్యం కష్టపడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు గత 4 నెలల నుండి జీతభత్యాలు చెల్లించక పోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లింపులో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని 2016 సంవత్సరంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. పంచాయతీ కార్మికుల శ్రమ దోపిడీ చేస్తూ సరైన సమయంలో జీతాలు చెల్లించకుండా వారి కుటుంబాలపై ప్రభావం చూపే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. కాగా మున్సిపాలిటీ పరిధిలో, గ్రామపంచాయతీ పరిధిలో చేసేది ఒకే విధమైన పని అయినప్పటికీ వేతనాలు చెల్లించడంలో వ్యత్యాసం ఉందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం 16 వేల 5 వందలు రూపాయలు చెల్లిస్తుంటే, గ్రామపంచాయతీ కార్మికులకు కేవలం 9 వేల 5 వందలు రూపాయలు చెల్లిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా అట్టి వేతనాలు ప్రతినెల చెల్లించకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు దుర్భరమైన పరిస్థితుల్లోకి నెట్టబడుతున్నాయన్నారు. నెలల తరబడి జీతాలు చెల్లించకుంటే వారికి కుటుంబ పోషణ భారమై మానసికంగా కృంగిపోతున్నారని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇటు పని భారంతో అనారోగ్య పాలు అవుతూ కాలం వెళ్ళదీస్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. వీరికి చట్టపరమైన హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు సక్రమంగా ప్రతినెల చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయితీ కార్మికులకు జీతాలు చెల్లించడం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. అంతేగాకుండా మల్టిపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, పి ఎఫ్, ఈ ఎస్ ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికులకు ఉద్యోగ విరమణ బెనిఫిట్ క్రింద 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఉద్యోగ విరమణ పొందిన మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న జీతభత్యాలు వెంటనే కార్మికులకు చెల్లించాలని, లేనియెడల ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకురాలు సత్యక్క, గజానంద్, దశరథ్, దయాల్ సింగ్, మజీద్, రాజేశ్వర్, దుర్గయ్య, నరసయ్య, సువర్ణ, జమున, గంగాధర్, చిన్న సాయన్న, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగలాముఖి పీఠంలో అష్టమి పూజ నిర్వాణ

**-అన్న ప్రసాద వితరణ చేసిన**

**- నంగునూరి శ్రీనివాస్ గుప్తా దంపతులు.**

**సూర్యఎల్లారెడ్డి.**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బీడీ వర్కర్స్ కాలనీలో ఆర్టీసీ బస్ డిపో పక్కన ఉన్న బగలాముఖి పీఠంలో శుక్రవారం అమ్మవారి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా అష్టమి పూజ నిర్వహించారు. పీఠం నిర్వాహకులు క్రాంతి పటేల్ ఆధ్వర్యంలో ఉదయం నుండి వివిధ పండ్ల రసాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు నంగునూరి శ్రీనివాస్ గుప్త దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి పటేల్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు ఈ పూజ కార్యక్రమానికి రాష్ట్రం లోని వివిధ జిల్లాలు మండలాలకు చెందిన వారు భక్తులు ,స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు, మరుమల్ల వెంకటేశం గుప్తా, నంగునూరు శ్రీనివాస్ గుప్తా , రేవంత్ అప్ప, సంతోష్ గుప్తా , శివ,తదితరులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డి తాలూకా టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## ఏ డి ఏ రత్న, సిడిపిఓ స్వరూపల తో పాటు పలువురు మహిళలను శాలువాలతో సన్మానించిన టి ఎన్జీవోస్

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం లో టి ఎన్ జి ఓ ఎల్లారెడ్డి తాలూకా అధ్యక్షులు లచ్చిగారి మహిపాల్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి వ్యవసాయ శాఖ ఏడి



రత్న, ఎల్లారెడ్డి సిడిపిఓ స్వరూప, ఇతర మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులం దరికీ శాలువాతో సన్మానం చేసి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ఎల్లారెడ్డి అధ్యక్షులు లచ్చిగారి మహిపాల్, కార్యదర్శి వి.శరణ్,కోశాధి కారి యు.రవీందర్, వైస్ ప్రెసిడెంట్-I జి.రాజా గౌడ్, వైస్ ప్రెసిడె ంట్-I జె.శ్రీకాంత్, ఫస్ట్ ప్రెసిడెంట్ ఉమెన్ జె. వసంత లక్ష్మి, జాయింట్ సెక్రెటరీ-I ఎన్.సంతోష్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ-II అభినవ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఉమెన్ డి. స్వాతి, ఆర్గనై జింగ్ సెక్రటరీ పి.కృష్ణ, పబ్లిక్ సెక్రెటరీ శంకర య్య, ఈసీ మెంబంY-I




ప్రశాంత్ కుమార్, ఈసీ మెంబర్-II బి.శారద, ఈసీ మెంబర్-III శరత్ చంద్ర ప్రసాద్, ఈసీ మెంబర్- IV యం.రవీం దర్,ముఖీద్ అలాగే మహిళా ఉద్యోగులు, లావణ్య, వాణి, ప్రసన్న రాణి, దుర్గపతి స్వాతి, ఎస్సీ బాలికల హాస్టల్ మ్యాట్రిన్ శారద, ఉద్యోగులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

**సూర్య మోర్తాడ్**




మండల కేంద్రంలో గల డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు జరుపుకు న్నారు. కళాశాల మహిళ ఉద్యోగస్తులు, కేక్ కట్ చేసి కళాశాల బృందం, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నేటి సమాజంలో మహిళల పాత్ర అన్ని రంగాల్లో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించగలగామని ఎప్పుడూ మహిళలే ముందున్నారని ఇది మహిళల విజయంగా భావిస్తున్నట్లు మహిళ ఉపాధ్యాయ బృందం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మహిళా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. పెద్దన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, అభివృద్ధి చెందిన రోజున మన దేశ గౌరవం పెరుగుతుందని అన్నారు. మన దేశంలో మహిళలకు ఒక ప్రత్యేకమైన గౌరవం ఇస్తామని, అందుకే మహిళ అంటేనే ఒక ఆదిశక్తిగా భావిస్తామన్నారు. అన్ని రంగాల్లో మహిళ లు అభివృద్ధి చెందుతున్నరని కొన్ని సంఘటనలు చూస్తేనే అర్థమవుతుంద న్నారు. ఉదహరణకు కొన్ని విషయా లను ఈ సందర్భంగా తెలిపారు. మన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కాగా ఢిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేఖ గుప్తా అదేవి ధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఇలా ఎందరో మహిళలు మనకు మార్గద ర్శకులుగా ఉన్నార న్నారు. రాజకీయ పరంగా గాని, ఉద్యోగ పరంగా గాని, రక్షణ రంగంలో గాని, వైద్య రంగం లో గాని, నేవి, ఎయిర్ ఫోర్స్ ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి రంగం లో మహిళలు విధులు నిర్వ హిస్తు దూసుకుపోతున్నారన్నారు. మహిళలు ఎందు లో తక్కువ కాదు అని నిరూపించుకోగలిగారన్నారు. జాతీయ, అంతర్జాతీ య స్థాయిలో గుర్తింపు తెచ్చుకోగలిగారన్నారు. ఇదిలా ఉండగా కళాశాల ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ మర్రిపల్లి భూపతి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. బ్యుల, మహిళా ఉద్యోగులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జస్టిస్ శమిమ్ అక్తర్ నివేదికలోని లోపాలను సరిదిద్దాలి

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కంతి పద్మారావు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో (యం ఆర్ పి ఎస్) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జస్టిస్ షమీం అక్తర్ ఇచ్చి న నివేదికలో ఉన్న లోపాలను సరిదిద్దుటకు ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కంతి పద్మారావు అన్నారు శుక్ర వారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఇంద్ర నగర్ కాలనీలో మాదిగల డప్పుల చప్పుడు కార్యక్రమంలో పాల్గొన్నారు డప్పుల చప్పుడు కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగల నుండి ఇద్దరికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని , ఎస్సీ వర్గీకరణ మూడు గ్రూపులు కాకుండా నాలుగు గ్రూపులను ఏబీసీడీ గా వర్గీకరించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు ,మూడు ప్రధాన డిమాండ్లతో ఈనెల 4 నుండి 10 వరకు జిల్లాలోని అన్ని మండలాలలో డప్పుల ప్రదర్శన జరుపబడుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంతి పద్మారావు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు శివనందం మాదిగ, నాగిరెడ్డి పేట మండల అధ్యక్షులు తోట సాయిలు మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆగమయ్య, గుంటి గారి గోపాల్ , సత్తిగారి కిష్టయ్య, బక్కోళ్ల సాయిలు , తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం మండల కేంద్రానికి చెందిన నలుగురు లబ్ధిదారులు బొళ్ళు సత్యనారాయణకు 60 వేలు, భాస్కర్ గౌడ్ కు 56 వేలు,ఆకుల సంతోష్ కు 44 వేలు,తాటిపాముల భాగ్యకు 60 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరేష్,మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

# ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ఒంటరిపల్లి గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో నరేష్ ఉపాధి పనులను పరిశీలించారు. గ్రామంలో ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న ఫామ్ పాండ్ పనులను పర్యవేక్షించారు. కూలీల హాజరు రిజిస్టర్ పరిశీలించి ఎండల తీవ్రతకు జాగ్రత్తపడాలని కూలీలకు సూచించారు వీరి వెంట ఏపీవో నరేందర్,పంచాయతీ కార్యదర్శి,టెక్నికల్ అసిస్టెంట్ వినోద్,ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు లక్ష్మణ్ కూలీలు పాల్గొన్నారు.

# ఘనంగా వాగ్దేవి విద్యానికేతన్ వార్షికోత్సవం

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా సాలూరు మండలంలోని వాగ్దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో వాగ్దేవి విద్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ ఆటపాటలతో, నృత్య ప్రదర్శనలతో సందడి చేశారు. వేడుకలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, వారిలో సృజనాత్మకతను పెంపొందించేలా ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యాన్ని, గురువుల కృషిని ప్రశంసించారు. అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు, సందడి చేసిన వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.